# దళితుల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యం

**మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న**



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న

డోర్నకల్, అక్టోబర్ 29 : దళితుల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న పేర్కొన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎస్సీ దళితులు ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు 485 గజాలు స్థలం ఇచ్చి, ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు నిర్మాణానికి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ రూ. 50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యా సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు బోరగల్ల శరత్ బాబు, చంద్ర శేఖర్, బాసిక అశోక్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మారబోయిన రాంభద్రం, బీఆర్ఎస్ నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, కందుల మధు, మతంగి అనిల్ , గౌస్ పాషా తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ శ్రేణుల ఇంటింటా ప్రచారం..**

మరిపెడ: కారు గుర్తుకు ఓటు వేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మున్సిపల్ కేంద్రంలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా డోర్నకల్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపును ఆకాంక్షిస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయనున్న ఎన్నికల మ్యానిఫెస్టోను రూ.5 లక్షల కేసీఆర్ బీమా, ఇంటింటా సన్న బియ్యం, రూ. 5016 ఆసరా, రైతుబంధు ద్వారా రూ.16 వేలు, రూ.15 లక్షల ఆరోగ్య బీమా, గృహిణులకు రూ.3 వేల సౌభాగ్య లక్ష్మి, రూ.400లకే వంట గ్యాస్ తదితర సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదని ప్రచారం చేశారు. అణునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సినవసరం ఉందన్నారు. పట్టణ కేంద్రంలో రూ.36 కోట్లతో వంద పడుకల దవాఖాన నిర్మాణంతో మెరుగైన వైద్య సేవలు అందజేసేందుకు ఎమ్మెల్యే కృషి చేశారని తెలిపారు. ఢిల్లీ గులాంలకు తెలంగాణలో తావులేదని స్థానికేతురులకు కనీస డిపాజిట్ దక్కనివ్వకుం డా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కే సముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కే మహేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఉప్పల నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, నాగమణి శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఉప్పల సతీష్, మాచర్ల రాములు, కురివి మధు, ముదిరెడ్డి భిక్షంరెడ్డి, వెర్మరెడ్డి రమేష్ రెడ్డి, కృష్ణాచారి పాల్గొన్నారు.



మరిపెడ: మున్సిపల్ కేంద్రంలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పార్టీ శ్రేణులు

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట: తొమ్మిదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని ఎంపీటీసీ పా తూరి మధురెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం శివారు చారితండాలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. సమీపంలోని మహారాష్ట్రం, కర్నాటక ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగడం లేదని రాష్ట్రంలో అమలు చేస్తునటువంటి పథకాలు తమ రాష్ట్రంలో ప్రవేశపెడితే బాగుంటుందని అక్కడి ప్రజలు కితాబిస్తున్నారని వివరించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో పడమట్టిగూడెం నుం చి నర్సింహులపేటకు తారురోడ్డు సౌకార్యంతో పాటు అన్ని తండలకు బీటీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో నాయకులు జొన్నగడ్డ వెంకన్న, చిమ్ముల వెంకటరెడ్డి, శ్రీశైలం, లింగ య్య, మల్లారెడ్డి, బాబు, యాకన్న, యాకన్న, అలువాలు కుమార్ పాల్గొన్నారు.



నర్సింహులపేట : పడమటిగూడెం గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఉయ్యాల వాడ వాసికి ఇండియా యంగ్ గెస్ట్ సీఈవో అవార్డు



అవార్డు తీసుకుంటున్న సంపంగి సురేష్

డోర్నకల్, అక్టోబర్ 29 : ఉయ్యాల వాడకు చెందిన సంపంగి సురేష్ ఇండియా యంగ్ గెస్ట్ సీఈవో అవార్డు ఆదివారం హైదరాబాద్‌లో తీసుకున్నాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ హైటెక్ సిటీ టీ హబ్‌లో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా సంపంగి సురేష్ ఇండియా యంగ్ గెస్ట్ సీఈవో అవార్డు అందుకున్నాడు. చిన్న వయస్సులో సంపంగి సురేష్ సంపంగి గ్రూప్ యొక్క సీఈవో పని చేస్తూ 500 మందికి ఉద్యోగాలు కల్పించారు. ఐటీ కార్యదర్శి జయశ్‌రాజన్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు రాజునాయక్

డోర్నకల్, అక్టోబర్ 29 : రేవంత్ రెడ్డి గిరిజనులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు తేజావత్ రాజునాయక్ అన్నారు. ఆదివారం బొడ్రా యి తండాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు తేజావత్ రాజునాయక్ మాట్లాడుతూ.. గిరిజనులు ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా నీచంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డికి గిరిజనులు తమ ఓటుతో సరైన బుద్ధి చెప్పుతారన్నారు. రేవంత్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడు పదవి నుంచి తొలగించాలన్నారు. గిరిజనులు అంతా ఒక్క తాటిపై వచ్చి రేవంత్ రెడ్డిని నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తేజావత్ భాస్కర్, వెంకన్న, బాష, బాసు, జమా, రాము, శివ, మంగ్యానాయక్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి గిరిజనులు, లంబాడీలను చులకన చేస్తూ మాట్లాడడం విచారకరమని, తక్షణమే లంబాడీలకు క్షమాపణ చెప్పి, టీపీసీసీ పదవికి రాజీనామా చేయాలని గిరిజన నాయకుడు పోట్యానాయక్ డిమాండ్ చేశారు. కొడంగల్ నియోజకవర్గంలో రేవంత్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని గిరిజనులు చూస్తున్నారన్నారు.

## బాధిత కుటుంబాలకు రెడ్యా పరామర్శ



మృతదేహానికి పూలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చిన్నగూడూరు, అక్టోబర్ 29 : మండలకేంద్రానికి చెందిన శ్రీరాం సోమయ్య, పత్తిపాక సత్యనారాయణ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ పార్థీవ దేహాలను సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో రెడ్యా వెంట బీఆర్ఎస్ నాయకులు దారాసింగ్, చెన్నయ్య, శ్రీరాములు సర్పంచ్ మల్లయ్య ఉన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గోశాలకు తవుడు వితరణ

తొర్రూరు, అక్టోబర్ 29 : విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు కర్ర గోపాల్‌రెడ్డి, ఆర్ భిక్షపతి, ఉప్పలయ్య జన్మదినం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని గోశాలకు ఆదివారం పాలిష్ తవుడును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఇట్ట సోమారెడ్డి, ఎండీ యాకూబ్, కోశాధికారి చెన్నోజు విజయకుమార్ మాట్లాడుతూ సంఘ సభ్యుల పుట్టిన రోజు సందర్భంగా గోవులకు తవుడు విరాళంగా అందజేశామన్నారు. ఉపాధ్యక్షుడు సీహెచ్ సంజీవరెడ్డి, గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, గోశాల వ్యవస్థాపకుడు రాజలింగం పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు నిబంధనలు పాటించాలి

నర్సంపేట, అక్టోబర్ 29: రాజకీయ పార్టీల నాయకులు విధిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి సూచించారు. నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం ఆమె వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసీల్దార్లు, పోలీసులు, ఇతర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 62 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించినట్లు తెలిపారు. వాటి జాబితాను జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని కోరారు. వాహనాలు, ప్రచార రథాలకు భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోషల్‌మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసుకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రచారంలో పరస్పర అల్లర్లు జరిగే ప్రదేశాలపై తగిన సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు అందించాలన్నారు. పోలీసులకు సమాచారం ఇస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చూడాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి రాజకీయ పార్టీ సహకరించాలన్నారు. సమీక్షలో డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుమల్, తహసీల్దార్లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కృష్ణవేణి

## దేశంలో పెరిగిపోతున్న మతోన్మాద దాడులు..

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 29 : దేశంలో రోజు రోజుకు మతోన్మాద దాడులు పెరిగి పోతున్నాయని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే కుట్రలపై పేద ప్రజలను చైతన్యం చేయాలన్నారు. భారత విప్లవ ఉద్యమంలో తమ ప్రాణాలర్పించిన వారికి నవంబర్ 1 నుంచి 9 వరకు సంస్మరణ సభను నిర్వహించాలన్నారు. అనంతరం సంస్మరణ సభ కరపత్రాలను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సూర్యం, రంగయ్య, అనిల్, సంతోష్, గంగరాజు పాల్గొన్నారు.